News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :353 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 2, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏం లేదు..

### మోడీని ఎన్నిసార్లు కలిసిన నో యూజ్

- రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు శూన్యమని విమర్శ
- ఫార్మా, ఎలక్ట్రానిక్స్, టూరిజం వంటి కీలక రంగాల్లోనూ మొండిచెయ్యి
- రాష్ట్ర విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని భట్టి విక్రమార్క ఆవేదన
- నిధుల కోసం ఎంపీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు

హైదరాబాద్: 2026-27 యూనియన్ బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు ఉంటాయని ఆశించామని.. కానీ బడ్జెట్‌లో తెలంగాణకు ఏమి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణకు నిధులు కేటాయించాలని అనేక సార్లు కేంద్రాన్ని, ప్రధాని మోడీని కలిసిన ప్రయోజనం లేదన్నారు. ఆదివారం (ఫిబ్రవరి 1) ప్రజా భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించి కేంద్ర బడ్జెట్‌పై భట్టి రియాక్ట్ అయ్యారు. బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం దారుణమని అన్నారు. పలుమార్లు కేంద్ర ఆర్థికమంత్రిని కలిసి నిధులు కేటాయించాలని అనేక వినతులు ఇచ్చామని అయినా బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోడం తీవ్రంగా నిరాశపర్చిందన్నారు.

మిగతా2లో



# హైదరాబాద్‌కు 3 హైస్పీడ్ రైళ్లు!

### భాగ్యనగరం నుంచి బెంగళూరు, పుణె, చెన్నై కారిడార్





- ఏడు నగరాలకు ప్రత్యేక కనెక్టివిటీ ఏర్పాటు
- ఏపీ, కేరళ, తమిళనాడు, ఒడిషాలో రేర్ ఎర్త్ కారిడార్
- డేటా సెంటర్లకు 2047 వరకు టాక్స్ హాలీడే
- ఆర్థిక నేరగాళ్లకు శిక్షలు తగ్గింపు
- క్యాన్సర్ మందులు చౌక.. సిగరెట్లు పిరం
- ఫారిన్ లిక్కర్ ధరలకు రెక్కలు.. విదేశీ ప్రయాణాలు చౌక
- ఐటీఆర్ గడువు జులై 31
- లోక్ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

మిగతా2లో

**తగ్గనున్న ధరలు**

- మొబైల్స్
- సోలార్, లెదర్ ఉత్పత్తులు
- బీడీలు,ఈవీ బ్యాటరీలు
- సీఎన్జీ, బయోగ్యాస్
- క్యాన్సర్ మందులు
- డయాబెటిక్ మెడిసిన్స్
- స్పోర్ట్స్ వస్తువులు
- మైక్రో అవెర్స్
- చెప్పులు
- ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు
- విదేశీ యాత్రలపై పన్ను
- దేశంలో తయారైన దుస్తులు

**పెరగనున్న రేట్లు**

- సిగరెట్లు
- ఫారిన్‌లిక్కర్
- లగ్జరీ వాచ్‌లు



## అమెరికా లెక్క మారుతోంది..

### మస్క్ సంచలన ట్వీట్..!

ప్రపంచ పెద్దన్నగా చెప్పుకుంటూ తమ దేశంతో పాటు ఇతర దేశాల పై పెత్తనం చేస్తున్న అమెరికాకు, దాని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ షాకిచ్చాడు. అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో భారత్, చైనాలతో పోలిస్తే అమెరికా స్థానం ఎక్కడో తేల్చిచెప్పేశాడు. అధికార సమతుల్యత మారుతోందంటూ మస్క్ చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది

మిగతా2లో



## ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం ఈ బడ్జెట్ ప్రధాని మోదీ

న్యూ ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఇది చరిత్రాత్మక బడ్జెట్ అని అభివర్ణించారు. మహిళల్లో పెరుగుతున్న సాధికారత, దేశంలో అవకాశాల విస్తరణను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. వరుసగా తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రిగా అరుదైన రికార్డును నిర్మలా సీతారామన్ సొంతం చేసుకున్నారని అన్నారు. ఈ బడ్జెట్ పుష్కల మైన అవకాశాలకు హైవే అని ప్రశంసించారు మోదీ. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను వాస్తవ రూపం లోకి తీసుకొచ్చేలా భారతదేశ ఉజ్వల భవితకు గట్టి పునాదిని వేసిందని అన్నారు. కొత్త రికార్డు.. కొత్త ధీమా ఇవాల్టి బడ్జెట్ చరిత్రాత్మకం. దేశం లోని మహిళా సాధికారతను ప్రతిబింబిస్తోంది. వరుసగా

మిగతా2లో

## ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

- కేసీఆర్ ను 4 గంటల 50 నిమిషాల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు
- నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు
- నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ
- నందినగర్ నివాసంలోనే కేసీఆర్ ను విచారించిన అధికారులు

మిగతా2లో





## చేతులు చాచి అడుక్కు తింటున్నాం

### చెప్పుకోవాలంటే సిగ్గుగా ఉంది..పాకిస్తాన్ ప్రధాని షాకింగ్ స్టేట్ మెంట్

### ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా ఒప్పుకున్న ప్రధాని షెహబాజ్ షరీఫ్

పాకిస్థాన్: పాకిస్తాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని స్వయంగా ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. దేశం అప్పుల మీద ఆధారపడి నడుస్తున్న పరిస్థితి తనకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. పాక్ కు ఆర్థిక సాయం కోరేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటించాల్సి రావడం తనకు సిగ్గుగా ఉందని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. ఇలా సహాయం కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి రావడం దేశ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తోందన్నారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక సంక్షోభం పై అసహనాన్ని వ్యక్తం చేశారు. విదేశీ రుణాల పై అధికంగా ఆధారపడటం పట్ల

మిగతా2లో

### రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్లుగా

## సిట్ ఆడుతోంది

: వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడమే కాంగ్రెస్ పాలన అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సిట్ విచారణ ముగిసిన తర్వాత నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. “రెండేళ్ల కాంగ్రెస్ పాలన గురించి మూడు ముక్కల్లో చెప్పాలంటే..

మిగతా2లో





### టిటిడి ఈవో అనిల్ కుమార్

## సింఘాల్ బదిలీ

తిరుపతి, : టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయ్యారు. ముద్దాడ రవిచంద్రకు టిటిడి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా2లో



## ఇరాన్‌తో డీల్ సెట్ చేస్తున్న ట్రంప్

అమెరికా: అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ప్రపంచాన్ని వణికించిన అమెరికా-ఇరాన్ యుద్ధ భయాలకు తెరపడిందనే సమాధానం వినిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అగ్ర నాయకత్వం నుంచి వస్తున్న తాజా ప్రకటనలు చర్చల దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ట్రంప్ తాజా ప్రకటన ఫాక్స్ న్యూస్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ ఇరాన్ మాతో మాట్లాడుతోంది. మేము ఏదైనా చేయగలమో లేదో వేచి చూడాలి. చర్చలు సాగుతున్నాయి కానీ ఫలితం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేం అని పేర్కొన్నారు. ఓ వైపు తమ శక్తివంత మైన యుద్ధ నౌకలు ఇరాన్ దిశగా కదులుతున్నాయని హెచ్చరిస్తూనే మరో వైపు దౌత్యపర మైన పరిష్కారానికి తలుపులు

మిగతా2లో

# హైదరాబాద్‌కు 3 హైస్పీడ్ రైళ్లు!

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

**ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు**

2026–27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025–26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

**మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు**

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై–పుణె, పుణె–హైదరాబాద్, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**రంగాల వారీగా నిధుల కేటాయింపు**

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

**బయోఫార్మా:** బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు.

**ఎంఎస్ఎంఈ:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎలక్ట్రానిక్స్:** ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు.

**పరిశ్రమలు:** కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

**పర్యావరణం:** కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

**పట్టణాభివృద్ధి:** నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

**పన్నులు, ఇతర ప్రతిపాదనలు**

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు.

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

**హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు**

ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 1. పుణే–హైదరాబాద్, 2. హైదరాబాద్–బెంగళూరు, 3. హైదరాబాద్–చెన్నై, 4. ముంబై–పుణే, 5. బెంగళూరు–చెన్నై, 6. ఢిల్లీ–వారణాసి, 7. వారణాసి–సిలిగురి కారిడార్లను ప్రకటించారు. వారణాసి, పాట్నాలలో షిప్ రిపేర్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు.

వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. టెక్స్‌టైల్ రంగం కోసం 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రంగం కోసం వచ్చే ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.2 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మూడు ఆయుర్వేద ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సులను తీసుకు రానున్నట్లు తెలిపారు.

# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), కేసీఆర్‌ను దాదాపు 4 గంటల 50 నిమిషాల పాటు విచారించింది. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్టు తెలుస్తోంది. నందినగర్ నివాసం నుంచి

**ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నంది నగర్ లోని కేసీఆర్ నివాసంలోనే సిట్ అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన ఎర్రవల్లి ఫాంహౌస్ కు బయల్దేరి వెళ్లారు. సిట్ విచారణ సందర్భంగా నంది నగర్ లోని కేసీఆర్ నివాసం వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. విచారణ ముగిసిన అనంతరం, కేసీఆర్ తన నివాసం బాల్కనీలో నిలబడి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే ఉందని, అయితే, అసమ్మతి లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పలువురు నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని, అందరినీ కలుపుకునిపోవాలని సూచించారు. సిట్ అధికారులు ఇవాళ కేసీఆర్ ను దాదాపు 5 గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏం లేదు..

ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్ అయినా నగరాన్ని విస్మరించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. సెమీ కండక్టర్ పార్క్ రాష్ట్రానికి కేటాయించాలని అనేక సార్లు కేంద్రాన్ని కోరామని గుర్తు చేశారు. సెమీ కండక్టర్ పార్క్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్న హైదరాబాద్‌ను పక్కన బెట్టారని అన్నారు. ఫార్మా రంగం అంటే హైదరాబాదేనని.. కొవిడ్ వ్యాక్సిన్ కూడా ఇక్కడే తయారైందన్నారు. బయోఫార్మా అంటే కేంద్రానికి తెలంగాణ గుర్తుకు రావాలి కదా అని అన్నారు. అలాగే క్రీడారంగంపై తెలంగాణ చాలా ఫోకస్ పెట్టిందని.. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని పెట్టామని గుర్తు చేశారు. స్పోర్ట్స్ విభాగంలోనూ తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. రేర్ ఎర్త్ మినరల్స్ మన రాష్ట్రంలోనే ఉన్నాయని.. సింగరేణి, రామగుండంలో ఈ ఖనిజాలు ఉన్నాయన్నారు. కానీ రేర్ ఎర్త్ మినరల్స్ విషయం లోనూ తెలంగాణపై కేంద్రం దృష్టి పెట్టలేదన్నారు. టూరిజం డెవలప్మెంట్ కోసం హైదరాబాద్‌ను పరిగణలోకి తీసుకోలేదని.. ఆరెంజ్ ఎకానమీలో నగరంపై దృష్టి పెట్టలే దని అన్నారు. బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గురించి కేంద్రం

పట్టించుకోలేదని ఆరోపించారు. 2047 గోల్ పెట్టుకుని తెలంగాణ ముందుకు వెళ్తుంటే.. దానికి ప్రోత్సా హం అందించాల్సిన కేంద్రం నెగ్లెక్ట్ చేస్తుందని.. యూనియన్ బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం చేసిన అన్యాయంపై పార్టీలకతీ తంగా స్పందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలు, మంత్రులను కలుస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# చేతులు చాచి అడుక్కు తింటున్నాం

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర అసంతృప్తి తెలియజేశారు. అడుక్కు తినాల్సి వస్తోందని, మిత్ర దేశాల వద్ద ఆర్థిక సహాయం, రుణాల కోసం దేబిరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి పరిణామాలు దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని, తలదించుకునే పరిస్థితులు కల్పిస్తున్నాయని అన్నారు. ఇస్లామాబాద్‌లో ఎగుమతిదారుల సమావేశంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడారు. రుణభారం పాకిస్తాన్ గౌరవాన్ని దిగజారుస్తోందని, ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యూహాలు అత్యవసరమని తేల్చి చెప్పారు. నాకు, మునీర్ కు సిగ్గేస్తోంది..ఆర్మీ చీఫ్ ను ప్రస్తావించిన ప్రధాని

ఈ విషయంలో తనకే కాకుండా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కూ సిగ్గుగా అనిపిస్తోందని ప్రధాని స్పష్టంగా చెప్పారు.దేశ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఈ వ్యాఖ్యల ద్వారా తెలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. విదేశీ రుణాలు లేకుండా దేశం నడవలేని స్థితికి చేరడం బాధాకరమని షెహబాజ్ షరీఫ్ అన్నారు. అప్పులు తీసుకొని వాటితో రోజువారీ ఖర్చులు నిర్వహించాల్సిన పరిస్థితి దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ప్రముఖ ఎగుమతిదారులు, వ్యాపారవేత్తల సదస్సులో షెహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ఎగుమతులు పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం అత్యవసరమని ఆయన సూచించారు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గట్టి ఆర్థిక సంస్కరణలు, అప్పుల పై ఆధారాన్ని తగ్గించడం తప్ప మరో మార్గం లేదని వారు అభిప్రాయ పడుతున్నారు. సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో సహా అధికారులందరికీ ఇది అవమానకరమని చెప్పారు. ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ తో కలిసి తాను ఆర్థిక సహాయం కోసం ప్రపంచ వ్యాప్తంగా భిక్షాటన చేస్తోన్నానని, అలా వెళ్లినప్పుడు చాలా సిగ్గుగా అనిపిస్తుందని వ్యాఖ్యానించారు. రుణాలు తీసుకోవడం తమ దేశ ఆత్మగౌరవానికి అతి పెద్ద భారంగా మారిందని, అవమానంతో తలదించు కుంటున్నామని షెహబాజ్ షరీఫ్ అన్నారు. రుణాలకు ప్రతిఫలంగా ఆయా దేశాలు తమకు చేసిపెట్టమని కోరే చాలా విషయాలకు కాదు అని చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాల కోసం యాచిస్తున్నామంటూ షరీఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడాన్ని, అంతర్జాతీయ

సహాయం పై అధికంగా ఆధారపడుతోందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఐఎంఎఫ్ నుంచి సహకారం, రుణాల పునరుద్ధరణ కోసం పాకిస్తాన్ ప్రస్తుతం ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ సమయంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సమస్యల సమయంలో తోడుండే మిత్రదేశాలుగా చైనా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్‌లను ప్రస్తావించారు. క్లిష్ట సమయంలో తమను ఆర్థికంగా ఆదుకుంటోన్నాయని ప్రశంసించారు. ఎటువంటి పరిస్థితుల్లో అయినా సరే తమకు నిరంతరం మద్దతునిస్తున్నాయని షరీఫ్ గుర్తుచేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్టుగా

# సిట్ ఆడుతోంది

- మొదటి పేజి తరువాయి

డైవర్షన్, సబ్ వెర్షన్, పర్ వర్షన్. ఇది ఈ రాష్ట్రంలో రెండేళ్లుగా జరుగుతున్న కాంగ్రెస్ పాలన తీరు. 8 + 8 గుండుసున్నా అన్నట్టుగా రాష్ట్ర పరిస్థితి ఉంది. కాంగ్రెస్, భాజపా అసమర్థత వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. కేంద్ర బడ్జెట్‌లో గత రెండు సార్లు దక్కింది సున్నా, ఈ సారి కూడా రాష్ట్రానికి గుండుసున్నా అని తెలుసు కాబట్టే ఆగమేఘాల మీద విచారణ తెరపైకి తెచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఒక్కరూ స్పందించలేదు. ప్రజల్లో అపోహలు, అసత్యాలు సృష్టించేందుకే సిట్ విచారణ పేరుతో నాటకాలు సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్టుగా సిట్ ఆడుతోంది. చట్ట ప్రకారం కేసీఆర్ ఉన్న చోటే విచారణ జరగాల్సి ఉంది. మేం కోర్టుకు వెళ్తే మాకు అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉంది. అయినా, చట్టాన్ని గౌరవిస్తూ కేసీఆర్.. సిట్ విచారణకు హాజరయ్యారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల గురించి పట్టించుకునేవారే లేరు. ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను గంజాయి ముఠా చంపితే కూడా పట్టించుకునేవారు లేరు. మేడారం జాతరలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. సిట్ విచారణల పేరుతో కాలక్షేపం చేయడమే కాంగ్రెస్ ఉద్దేశం. దిల్లీకి 50..60 ట్రిప్పులు కొట్టారు గానీ, సాధించిందేమీ లేదు. ఇకనైనా డైవర్షన్ రాజకీయాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలి" అని కేటీఆర్ అన్నారు.

## మోదీ నాయకత్వంలో దార్శనిక కేంద్ర బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి

ద్వారా మౌలిక సదుపాయాల కల్పనతో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుందని చెప్పారు. అలాగే స్థిరమైన రవాణాను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఏపీ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థవంత మైన నాయకత్వంలో అరుదైన కారిడార్లు, తూర్పు తీర పారిశ్రామిక కారిడార్, మెరుగైన ప్రజా మూలధన వ్యయం, మత్స్యకార అభివృద్ధి, తీరప్రాంత లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా పెట్టుబడి వృద్ధి, పెద్ద ఎత్తున ఉపాధి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. రాష్ట్రాలకు సాధికారత కల్పించడం, మధ్య తరగతిని బలోపేతం చేయడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ

-మొదటిపేజీ తరువాయి

రవిచంద్ర ప్రస్తుతం సిఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. జీఏడీలో రిపోర్టు చేయాలని అనిల్ కుమార్ సింఘాల్ కు ఆదేశాలు జారీ అయ్యాయి. 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సింఘాల్ గతంలో 2017 మే 6 నుంచి 2020 అక్టోబర్ 4 వరకు టిటిడి ఈవోగా పనిచేశారు. కేంద్ర సర్వీసులో ఉన్న ఆయనకు టిటిడి ఈవోగా రెండోసారి అవకాశం లభించింది. గతేడాది సెప్టెంబరులో ఆయన టిటిడి ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టారు.

## ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం

# ఈ బడ్జెట్ ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు అని మోదీ అన్నారు. సుదీర్ఘ లక్ష్యాల ఆవశ్యతను వివరిస్తూ భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదని, సాధ్యమైనంత త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడేందుకు 2026 బడ్జెట్ పటిష్ఠమైన పునాది వేసిందని అన్నారు. బడ్జెట్ కొత్త శక్తిని, ఆర్థిక సంస్కరణల వేగానికి ఊతమిచ్చేలా ఉందని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వేగానికి ఊతమిచ్చే రోడ్ మ్యాప్ ఈ బడ్జెట్ అని, కొత్త, రైజింగ్ ఇండస్ట్రీస్, సన్‌రైజ్ సెక్టార్లకు గట్టి సపోర్ట్ ఇస్తోందని మోదీ అన్నారు. ఇది అసాధారణని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా విశ్వసనీయ మైన, ప్రపంచ ప్రజాస్వామ్య భాగస్వామిగా, విశ్వసనీయ క్వాలిటీ సప్లయిర్‌గా ఇండియా పాత్ర గణనీయంగా పెరుగుతోందన్నారు. భారతదేశం ఇటీవల కుదుర్చుకున్న 'మదర్ ఆఫ్ డీల్స్' ప్రయోజనాలు దేశ యువతకు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దక్కుతాయని అన్నారు. ఆ దిశగా ఈ బడ్జెట్‌లో కీలకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## ఇరాన్‌తో డీల్ సెట్ చేస్తున్న ట్రంప్

-మొదటిపేజీ తరువాయి

తెరిచి ఉంచారు. ఇరాన్ స్పందన ఏమిటంటే?, ఇరాన్ కూడా యుద్ధం తమకు ఇష్టం లేదని స్పష్టం చేసింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ అలీ లారిజానీ మాట్లాడుతూ మీడియాలో జరుగుతున్న ప్రచారం పక్కన పెడితే, చర్చలకు సంబంధించిన నిర్మాణాత్మక ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి అని వెల్లడించారు. చర్చలకు తాము సిద్ధమేనని, అయితే అవి న్యాయంగా, గౌరవ ప్రదంగా ఉండాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఖ్చి పేర్కొన్నారు. తమ క్షిపణి వ్యవస్థ, రక్షణ సామర్థ్యాల పై మాత్రం ఎటువంటి చర్చలు ఉండవని ఇరాన్ స్పష్టం చేసింది. వివాదానికి అసలు కారణం ఏంటి?, ఇరాన్ తన అణు కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని, అణ్వాయుధాలు లేని కొత్త ఒప్పందం పై సంతకం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. ఇరాన్ లో నిరసనకారుల పై జరిగిన అణచివేతను ట్రంప్ తీవ్రంగా ఖండించారు. దీని పై స్పందించకపోతే సైనిక చర్య తప్పదని గతంలో హెచ్చరించారు. పశ్చిమాసియాలో అమెరికా తన యుద్ధ నౌకలను, విమానాలను భారీగా మోహరించడంతో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. మరో వైపు యుద్ధం సంభవిస్తే అది ఇరు దేశాలకే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను నష్టాన్ని కలిగిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాలు వెనక్కి తగ్గి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని చూస్తున్నాయి. ఒకవేళ ఈ చర్చలు సఫలమైతే, పశ్చిమాసియాలో శాంతి నెలకొనే అవకాశం ఉంది.

## అమెరికా లెక్క మారుతోంది..

-మొదటిపేజీ తరువాయి

. ఈ ఏడాది ప్రపంచంలో టాప్ జీడీపీ (స్థూల జాతీయోత్పత్తి) కలిగిన దేశంగా 31.82 ట్రిలియన్ డాలర్లతో అమెరికా కొనసాగుతోంది. ఆ తర్వాత స్థానంలో చైనా 20.65 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో జర్మనీ 5.33 ట్రిలియన్ డాలర్లతో కొనసాగుతుండగా భారత్ 4.51 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే ప్రపంచ జీడీపీ వృద్ధిలో ఆయా దేశాల భాగస్వామ్యం ఎలా ఉందని చూస్తే మాత్రం అమెరికాకు షాక్ తప్పలేదు. ఈ ఏడాది ప్రపంచ జీడీపీ వృద్ధిలో భాగస్వామ్యం ఆధారంగా దేశాల్ని చూసినప్పుడు 26.6 శాతం వాటాతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. అలాగే 17 శాతం వాటాతో భారత్ రెండో స్థానంలో ఉంది. అమెరికా మాత్రం కేవలం 9.9 శాతం వాటాతో మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఇండోనేషియా, టర్కీ, నైజీరియా, బ్రెజిల్, వియత్నాం, సౌదీ అరేబియా,

జర్మనీ వంటి దేశాలు ఉన్నాయి. దీంతో ఎలాన్ మస్క్ అధికార సమతుల్యత మారుతోందంటూ అమెరికాను హెచ్చరిస్తూ ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో ట్రంప్ తో సన్నిహిత సంబంధాలు నెరిపిన మస్క్ ఆ తర్వాత దూరమయ్యారు.

## కనుల పండువగా 'కళ్యాణ' మహోత్సవం!

- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- కూసుమంచిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి :** మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరవశం వెల్లివిరిసింది. శ్రీ స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

పట్టువస్త్రాల సమర్పణ

ఈ వేడుకకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివార్ల కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆయన పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

లోక కళ్యాణమే లక్ష్యం

పూజల అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "స్వామివారి కృపతో కూసుమంచి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని" ఆకాంక్షించారు. శాంతి, సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,** భద్రాచల పట్టణానికి పక్కనే ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల పంచాయతీ గొల్లగట్ట గ్రామం మన జిల్లా ప్రజలకే కాకుండా రాష్ట్రంలో కూడా ఎంతో పేరున్న ఊరు మా గ్రామంలో ఫిబ్రవరి 26, 27, 28 తారీకుల్లో నాభిశిల బొడ్రాయి శ్రీముక్తేశ్వరి ముత్యాలమ్మ తల్లి పోతురాజు స్వామి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి బండారు శ్రీకాంత్ వారి కుమార్తెలు యువన సుస్మిత మోక్షిత నాగశ్రీ ఊరి పెద్దలు పూణెం పసయ్య, గొంది ప్రసాద్, గొంది ఆదినారాయణ, కారం వెంకటేష్, మడివి రామారావు, పోడియం చిన్నారావు, గొంది వెంకటేష్, గొంది రామారావు, గుండి భాస్కర్, సల్లం గణేష్, కల్లూరి కృష్ణ, పూణెం శ్రీను గ్రామ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాలని చుట్టుపక్కల ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ధ

## సిట్ విచారణకు కేసీఆర్‌ను పిలవడం సబబుకాదు: గుట్టుపు మచ్చేందర్



**ఫిబ్రవరి (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

సిట్ విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర ను పిలవడం సబబుకాదని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టుపు మచ్చేందర్ అన్నారు.

ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్ చౌక్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గుట్టుపు మచ్చేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు.

సాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, రైతు సంక్షేమం వంటి రంగాల్లో కేసీఆర్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌పై సిట్ విచారణల పేరుతో వేధింపులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి



- మంత్రి కొండా సురేఖ
- ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి
- ఐక్యతతోనే విజయం సాధ్యం.. ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు

**సికె న్యూస్ ప్రతినిధి ,ఏదులాపురం :** మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఐక్యమత్యమే మహాబలం

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు

మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రచార హోరుకు సర్వం సిద్ధం

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్య జీవితాన్ని మార్చే ఆయుధం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 01:**విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి,



మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు.

అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి మరియు బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



**ఫిబ్రవరి (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు జూనియర్ కాలేజీలో ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రిన్సిపాల్ గజ్వాడ రాములు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులుఉపాధ్యాయుల మధ్య మరపురాని జ్ఞాపకాలను సృష్టించింది.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రసోలా శ్రీశైలం గారు హాజరై, విద్యార్థులను రాబోయే పరీక్షలపై దృష్టి సారించాలని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.

క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గమని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన డాన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, భావగర్భిత ప్రసంగాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గజ్వాడ రాములు , సంజీవ్ నాయక్, మొహమ్మద్ జాకీర్, అజీజ్ పీఈటీ , సంతోష్ పీడీ సహా సమస్త ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ ఫేర్‌వెల్ వేడుక విద్యార్థుల జీవితాల్లో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచింది.

## 24 వ డివిజన్ ఆధార్ అభ్యర్థి మైసా జీవన్

ఆరు డివిజన్ లో ఆధార్ పార్టీ పోటీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,**మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ ఆరు డివిజన్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇన్చార్జి బోడీకల ప్రేమ్ దయాల్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఆధార్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆలం వెంకటేశ్వర్లు అధ్యక్షతన బి ఫామ్ లో అందజేశారు. ఈ సంద్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ లో 24 వ డివిజన్ ఆధార్ అభ్యర్థి గా మైసా జీవన్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధార్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా ఆధార్ పార్టీ ఉందని ఆరు డివిజన్లో అత్యధిక మెజారిటీతో కచ్చితంగా విజయం సాధిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ఆధార్ పార్టీ అధికారం లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.




## పరిపాలన చేతకాక, SIT అక్రమ కేసులు కబర్దార్

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



**ఫిబ్రవరి (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...

కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని

పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## వార్షికోత్సవ మహోత్సవాలకు శ్రీనివాస్ రెడ్డి కి, ఆహ్వాన పత్రిక అందజేసిన, సర్పంచ్ రాజి రెడ్డి



**పిబ్రవరి 01 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం బోనాల కొండాపూర్ లో గ్రామంలో జరుగనున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి వార్షిక మహోత్సవాలకు రావాలని, చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని, చేగుంట మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, ఆహ్వాన పత్రిక వారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు

# నాయకపోడు నిరుద్యోగ యువతకు గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్,),ఫిబ్రవరి 01,**ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్కుల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో తయారవుతున్న నాయకపోడు మాస్కుల తయారీ ప్రక్రియను పరిశీలించి, కళాకారుల తో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, సమస్యలు,అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్కులు నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఈ సంప్రదాయ హస్తకళను పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, మండలంలో ఉన్న నాయకపోడు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో "గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం"ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమవుతుందని, తొలి దశలో 30 మంది నాయకపోడు నిరుద్యోగ యువతీయువకులతో రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి శిక్షణార్థికి రోజుకు రూ.300/- చొప్పున స్కాలర్‌షిప్ అందజేయ బడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో సంప్రదాయ నాయకపోడు మాస్క తయారీతో పాటు నాణ్యత మెరుగుదల, ఆధునిక డిజైన్‌లు, మార్కెటింగ్ అంశాల పై కూడా ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు స్వయం ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ హస్తకళలకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుంచి ఏపీఎం ఆర్. ఉపేందర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్ శిక్షణను అందిస్తారని, గురుశిష్య విధానంలో ప్రాయోగికంగా నైపుణ్యాలు నేర్పిస్తారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క తయారీ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే లేడు కాంగ్రెస్ ఎంపీ లేడు అయినా అభివృద్ధి పాదంలో ఉప్పల్ నియోజకవర్గ
- ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్లో గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉండేది నియోజకవర్గం అనాధగా మారేది. ఒక్క రూపాయి నిధులు ఇవ్వకపోయేది.కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.అందుకు ఉదాహరణ మా ఉప్పల్ నియోజకవర్గం.కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు.అయినా అన్న గీ ఇబ్బంది ఉంది అని అడగ్గానే సీఎం రేవంతన్న నిధులు ఇస్తున్నారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ గల్లీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల జాతర గతంలో ఏనాడు కనిపించలేదు.పార్టీ ఏదైతే ఏంది,వారంతా నా ప్రజలు.ఈ తెలంగాణ బిడ్డలు,ఈ నగర వాసులు.వాళ్ళకు పనులు కావాలి,సంక్షేమ ఫలాలు అందాలి,పార్టీలతో రాజకీయం ఎన్నికలప్పుడు చేద్దాం. ఇప్పుడంతా అభివృద్ధి ఆలోచనే అని సీఎం రేవంతన్న ఇచ్చిన భరోసా అది.అని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి,అన్నారు

## ఇసుక టాక్టర్స్ ను సీజ్ చేసిన పోలీసులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో చిన్న మండవ మున్నేరు నుండి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టాక్టర్స్ ను ఆదివారం నాడు చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు అనంతరం స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు

చిన్న మండవ మరియు తిమ్మినేనిపాలెం లో ఇసుక రేవుల వద్ద ఇసుక అక్రమ రవాణా చేయకుండా పోలీస్ మరియు రెవెన్యూ ఆధ్వర్యంలో గాడి కొట్టించడం జరిగింది కావున ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడును.

## అంగరంగ వైభవంగా గోదావరి మాత నదిహారతి...

గోదావరి మాత నదిహారతి పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,**మాఘ (వ్యాస పూర్ణిమ)ను పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి అర్చక స్వాముల మంత్రోచ్ఛారణల తో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో మాఘ (వ్యాస పౌర్ణమి) సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం లోని చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామ్య నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవి కుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం అర్చక స్వాములు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, పాపకొల్లు వీరయ్య సారపాక దంపతులు అశోక్ కుమార్ శర్మ భద్రాచలం, శ్రీనిధి గోల్డ్ షాప్ పాల్వంచ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నది హారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. గోదావరి నదిహారతి కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులతో పాటు భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనిషా రాహుల్ కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ, దేవస్థానం డి ఈ రవీందర్, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలంలో ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా చింతకాని మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసి శాంతియుతంగా నిరసన తెలియజేయడం జరిగింది.

కెసిఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించిన గులాబీ సైన్యం.

పాలన చేతగాక, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది

తెలంగాణ రాష్ట్రం ఎంతో కృషితో తెచ్చుకున్న అధినేత కేసిఆర్ ని ఎంతో సుభిక్షంగా పరిపాలన చేసిన రైతులు ఎంతో పరిపాలన చేసిన కేసీఆర్ ని రాజకీయ వేధింపులపై చేయడం సరికాదు కేసీఆర్ కి జోలికి వస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ ...

ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు మండల సర్పంచులు వార్డ్ మెంబర్లు యువజన నాయకులు కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంబటి రాంబాబు అసభ్యకరమైన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన చింతకాని మండల టిడిపి. కమిటీ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు అసభ్యకరమైన పదజాలంతో దూషించడానికి చింతకాని మండల టిడిపి కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ చింతకాని మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు అమరావతి రాజధాని నిర్మాణం ఆంధ్ర రాష్ట్రానికి వరప్రదాయం అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమం తో ముందుకు పోతున్న నారా చంద్రబాబు నాయుడు ని చూసి ఓర్వలేని తనంతో ప్రతిపక్ష నాయకుడు స్థాయిని దిగజార్చుకొని ఈ విధంగా విషపూరితంగా మాట్లాడటం మానుకోవాలని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి రాంబాబుకు సరైన రీతిలో బుద్ధి చెప్తారని వారు తెలిపారు ఈ యొక్క విలేకరుల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నమ్మక రామారావు సీనియర్ నాయకులు న నక గోపాలరావు కోశాధికారి మల్లెల సత్యనారాయణ బండి ప్రసాదు కూచిపూడి సతీష్ ఎస్కే జానీ మియా తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొని ఖండించినారు



## అంగరంగ వైభవంగా అప్పిరెడ్డిపల్లి లో ప్రసన్నాంజనేయ దేవాలయం లో సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవం.












**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జనవరి 31.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న అప్పిరెడ్డిపల్లి లో అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం లో ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినారు.

శ్రీ సీతారాముల కళ్యాణం బ్రాహ్మణుల చేత వేదం మంత్రాల ద్వారా సన్నాయి మేళం డప్పు చప్పుళ్లతో వైభవంగా నిర్వహించినారు.

గుడి చైర్మన్ తుమ్మల రవీందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తుమ్మల సత్యనారాయణరెడ్డి తుమ్మల కృష్ణార్జున రెడ్డి తుమ్మల శ్రీకాంత్ రెడ్డి తుమ్మల కర్ణాకర్ రెడ్డి తుమ్మల సుదర్శన్ రెడ్డి మోదాల వెంకటేశం తదితరులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని.

ఈ మహోత్సవ వేడుకలు కనూలార తిలకించి భగవంతుని ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
ఉప్పల్ లోని కాప్రా బీరప్ప గడ్డ లో ఇస్రాద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి.హాజరయ్యారు.చిలకనగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ లో శనివారం రాత్రి ఇస్రాత్ ఖాన్ ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆకిటి ఆగం రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, అఫ్జల్, అన్వర్, ఆసిఫ్, మోసిన్, ఫహీమ్, జగదీష్, బాలచందర్,పాల్గొన్నారు

## త్రిశక్తి క్షేత్రంలో 12వ పుష్కార వార్షిక కుంభాభిషేకం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 31.**శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ పుష్కర వార్షిక కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా చివరిరోజు ఆదివారం మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, కుంభాభిషేకం, భక్తులకు కుంభజల సంప్రోక్షణ, పౌర్ణమీ ప్రయుక్త విశేష కళ్యాణోత్సవం, మహదాశీర్వచనం, ధ్వజారోహణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవార్లకు హారతి అనంతరం దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు.

## లింగరాజు పల్లి గ్రామంలో పూర్తిగా మద్యపాన నిషేధం తీర్మానం చేసుకున్న గ్రామ ప్రజలు.

- గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకమండలి సమక్షంలో తీర్మానం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సర్పంచ్ ఆధ్వర్యంలో పూర్తిగా మద్యపానం నిషేధం నిషేధించాలని బెల్ట్ షాపులు గ్రామంలో నిర్వహించవద్దని గ్రామ ప్రజల గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది.

ఎవరైనా ఈ తీర్మానాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని భారీ జరిమానా విధిస్తామని గ్రామపంచాయతీ పాలకమండలి హెచ్చరించింది.

ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గమనించాలని పత్రిక ద్వారా కోరినారు.

## మాజీ సీఎం కేసీఆర్ పై కక్ష సాధింపు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.

- ప్రజలను మభ్యపెట్టటానికే.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 31.** వలిగొండ మండలం గోకారం గ్రామంలో ఈరోజు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కెసిఆర్ పై అక్రమంగా కేసు బనాయిస్తున్న చేతగాని సీఎం రేవంత్ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి డైవర్స్ రాజకీయాలు చేస్తూ కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి విదేశాలకు పోతున్నాడు కార్యక్రమంలో గోకారం బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని సిట్ విచారణ సందర్భంగా



**సి కె న్యూస్ రిపోర్టర్ ఆత్మకూర్ యం షైక్అజీజ్:**గౌరవ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు లిపల్లెర్ల గ్రామ పంచాయతీ వద్ద ప్రభుత్వ కక్షపూరిత నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి గారు లోడి రాజేందర్ గౌడ్ సోలిపురం వెంకటరెడ్డి ఏనుగు మధుసూదన్ రెడ్డి పెసరకాయల నరసింహారెడ్డి నవీన్ రెడ్డి బండి మల్లయ్య మహేందర్ రెడ్డి మల్లారెడ్డి మోహన్ రెడ్డి జనపల శేఖర్ వంగపల్లి అర్జున్ నరేష్ దండు మల్లేష్ శ్రీశైలం మహేష్ ఉదయ్ ప్రశాంత్ సంపత్ క్రాంతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జై తెలంగాణ జై ఖజ=ద

## చింతకాని ఎస్ఐను సన్మానించిన తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామసర్పంచ్ చాపల మడుగు వీరబాబు చింతకాని ఎస్ఐ వీరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి సాలవ తో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బండి సైదులు, బండి గోపీనాథ్, సూర్నాకంటి నాగేశ్వరావు,గోగుల రామ్మూర్తి, ఐతం దేవేందర్, మరీదు మధు తదితరులుపాల్గొన్నారు

# పద్మశాలి ముద్దుబిడ్డకు సన్మాన కార్యక్రమం గుర్రం సత్యనారాయణ 13 వ వార్డు కార్పొరేటర్ గా విజయం

**సీకే న్యూస్ ఆత్మకూరు (ఎం )రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘ భవనంలో షోలాపూర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ ఎన్నికల్లో గ్రామ పద్మశాలి ముద్దుబిడ్డ గుర్రం సత్యనారాయణ 13 వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాధించిన శుభ సందర్భంగా పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పద్మశాలి కుల బంధువులు , బిజెపి గ్రామశాఖ నాయకులు , సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ దంపతులు , మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి , గ్రామ ప్రముఖులు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా కార్పోరేటర్ గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ షోలాపూర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కార్పోరేటర్ గా నా విజయం కేవలం పదవి లేదా వ్యక్తిత్వ విజయం కాదు అని ఇది నా బాల్య జ్ఞాపకాలకు , నా తల్లిదండ్రుల ఆశీస్సులు , నా కుటుంబ సభ్యుల సహకారం , వార్డు ప్రజలు నాపై ఉంచిన అపారమైన నమ్మకానికి దక్కిన గౌరవం అని అన్నారు . మేము షోలాపూర్ లో స్థిరపడిన మా పూర్వీకుల మూలాలు ఇక్కడే అని మా గుర్రం వారి కుటుంబ సభ్యులు ఇక్కడే వున్నారు వారిని మరియు కుల బంధువులను కలవడానికి వచ్చానని అన్నారు . పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు . పద్మశాలీల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు .కార్పోరేటర్ గా గెలిచిన నాకు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు . ఈ కార్యక్రమం అనంతరం బిజెపి గ్రామశాఖ అభ్యర్థన మేరకు బిజెపి జెండాను ఆవిష్కరించారు . గ్రామంలోని గురుజును , సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించారు . గుర్రం వారి కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ , మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి , గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఏలూరి సుదర్శన్ , పొడుగు భార్గవి సత్యనారాయణ , లోడి మణికాంత్ గౌడ్ , ఆంబోజు కృష్ణ , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , పొడుగు వెంకటేష్ , గుర్రం నారాయణ , గుర్రం వాసుదేవ్ , సాయిని వెంకటేష్ , సాయిని అశోక్ , ఏలూరి వెంకటేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం సంతోష్ , గుర్రం మల్లేష్ , పొడుగు సత్యనారాయణ , గుర్రం సుజాత , గుర్రం సునీత , బిజెపి నాయకులు ఎదుళ్ల మల్లారెడ్డి , గోరిపెల్లి మల్లారెడ్డి , వెంకన్న గౌడ్ , రమేష్ గౌడ్ , కార్పోరేటర్ సోదరులు గుర్రం లక్ష్మీ నారాయణ , గుర్రం చందు , షోలాపూర్ పద్మశాలి కులబంధువులు , చేనేత నాయకులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు .



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి.



**టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెల్లవారుజామున 5 గంటలకు లేచి గ్రామాలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని,సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు కార్మికులకు ఇవ్వాలని,అప్పుడు మాత్రమే కార్మికులకు న్యాయం జరుగుతుందని టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి. రామయ్య అన్నారు.

ఈరోజు ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రైతు వేదికలో గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం యూనియన్ మండల అధ్యక్షులు మోచర్ల.జయరాజు అధ్యక్షతన జరిగినది.

ఈ జనరల్ బాడీ సమావేశంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు రామయ్య పాల్గొని మాట్లాడుతూ గత పాలకులు అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా సుమారు 45 రోజులు గ్రామ పంచాయతీ కార్మికులు సుదీర్ఘంగా సమ్మె నిర్వహించడం జరిగిందని,అట్టి సమయములో ప్రతిపక్ష పార్టీగా ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వారు పెద్దలు కార్మికుల దగ్గరకు వచ్చి మేము అధికారములోకొస్తే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం,వారి వేతనాలు రెగ్యులర్గా క్రమం తప్పకుండా నెల నెలా చెల్లిస్తామని,వారి వేతనాలు పెంచి,రెగ్యులర్ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల గురించి గానీ,వారికి రక్షణ పరికరాలు ఇచ్చే విషయమై గానీ,వారి డిమాండ్ల నెరవేర్చే విషయమై గానీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆలోచించకపోవడం శోచనీయం.. ఇటువంటి వైఖరీ వల్ల పంచాయతీ కార్మికులు పలు రకాల ఆందోళనలకు, భయభ్రాంతులకు గురి అవుతున్నారు.నూతనంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా ఎన్నికైన మరియు పాలకవర్గ సభ్యులు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి,వారు వేతనాలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,మరీ ముఖ్యంగా చింతకాని మండలం లోని ఎనిమిది గ్రామ పంచాయతీలలోని వర్కర్స్ కు సుమారు 6 నెలల నుండి జీతాలు రావడంలేదని,వెంటనే ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు స్పందించి ఆ వేతనాలు ఇప్పించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ మన సమస్యలు పరిష్కారం కోసం మనం అందరం ఐక్యంగా ఉండాలని,అప్పుడు మాత్రమే మన సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.కావున ఈ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలో పని చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులందరూ కూడా మన సమస్యల మీద ఐక్యంగా పోరాటం నిర్వహించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. కొత్తగా సర్పంచులు గా ఎన్నికైన వారు కూడా కార్మికులకు సహకరించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాసు,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు తెల్లూరి వెంకటేశ్వర్లు,మండల కమిటీ ప్రధాన కార్యదర్శి భహాటమ్ ఫణి రాజు,దేశబోయిన కొండలు, పడిశాల గోపయ్య,మాతంగి రాము,చెరుకుపల్లి కొండలు, కందిమల్ల బుచ్చిబాబు, ూా.ఎ.బాషా సాహెబ్,మడుపల్లి నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలం నరసింహపురం గ్రామంలో.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండలం నరసింహపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు మల్లు నందిని విక్రమార్కలిచోరువతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీచేయడం జరిగినది. లంక. వెంకటేశ్వర్లు=(60,000). దొడ్డ సాయమ్మ =(60,000). వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ మరియు నరసింహపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు&చీఎ= సైన్యం అధ్యక్షులు. నాటు రాయి వెంకట్రావు నరసింహపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ అచ్చయ్య . ఏపూరి గంగయ్య . లంజపల్లి వెంకటరావు కర్రీ వెంకటేశ్వర్లు . ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## నేషనల్ బాక్సింగ్ గేమ్ కు సెలెక్ట్ ఐన రూప కు ఘన సన్మానం






**సి కే న్యూస్ .**నేలకొండల్లి గురుకుల పాఠశాల విద్యార్థి రూప మొన్న జరిగిన హైద్రాబాదు రాష్ట్రస్థాయిలో బాక్సింగ్ పోటీలో గెలుపొంది బంగార పతకం సాధించింది.. అలాగే నేషన్ ల్ గేమ్స్ అర్హత సాధించిది

ఈ నెల 3నుంచి 12వరకు నేషనల్ స్థాయిలో కర్ణాటక లో జరుగు బాక్సింగ్ గేమ్ కి సెలెక్ట్ కావడం జరిగింది.. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో అభిందన సభ ప్రిన్సిపాల్ శ్రీలత వైస్ దుర్గ ఏర్పాటు చేయటం జరిగింది.. అలాగె సిఎం కప్ క్రీడలో మండల స్థాయిలో జరిగిన పోటీలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు వాలీ బాల్ కీర్తి ఆధ్వర్యంలో మండల స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందడం జరిగింది ... ఈ సందర్భంగా విద్యార్థునిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు , నేషనల్ బాక్సింగ్ గేమ్ అర్హత సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని రూప కు సూచించారు... ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ తంగిరాల నరసింహారావు, స్టాఫ్ మరియు పిటి, పిడిలు , గౌరవ సభ్యులు సుధాకర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు మరియు పిటి, పిడిలు పాల్గొన్నారు..

## హెచ్సిఏ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 14 స్టేట్స్ సెలక్షన్స్....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 01,**భద్రాచలం చేతన క్రికెటర్ అకాడమీ కి చెందిన ప్రసన్న కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 స్టేట్ టీం కి సెలెక్ట్ అయ్యారని తెలియజేయూటకు గర్వంగా భావిస్తున్నాము.,వైజాగ్ లో జరగబోయే సౌత్ ఇండియా అండర్ 14 టోర్నమెంట్ లో పాల్గొనబోతున్నాడు. ప్రసన్న కుమార్ ఆర్థికం గా ఎన్నో ఇబ్బందులు పడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణం లో తనలో ఉన్న ప్రతిభ ను చేతన క్రికెట్ అకాడమీ ప్రధాన కోచ్ చరణ్ తేజ గుర్తించి తనకు అన్నివిధాల ఆర్థిక సహాయం చేస్తూ తనకు కావాల్సిన క్రీడా పరికరాలు సమకూరుస్తూ తన క్యాంపు లోనే ఉచిత కోచింగ్ అందిస్తూ ప్రసన్నకుమారు ని హెచ్ సి ఏ టీం కి సెలెక్ట్ కావటాని కి ముఖ్య పాత్ర పోషించడం జరిగింది., ఈ విషయం తెలుసుకున్న పలువురు పెద్దలు ప్రశంసలు అందజేశారు..

# ముగింపు దశకు ఆరుట్ల యూత్ కాంగ్రెస్ క్రికెట్ టోర్నమెంట్..

**మూడో రౌండ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందజేసిన నాయకులు..**



**రంగారెడ్డి జిల్లా, మంచాల, సి కే న్యూస్**ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి జాతరను పురస్కరించుకుని ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు దశకు చేరుకుంది. ఆదివారం నిర్వహించిన మూడో రౌండ్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో రౌండ్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు నూకం బాలరాజు, రావుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్, కార్యదర్శి చీమర్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ఊదరి నర్సింహా, కార్యదర్శి చెనమోని శంకర్, ఆరుట్ల వార్డు మెంబర్లు ఎండి. ఇమ్రాన్, అనంగల్ల జగన్నాధం, నాయకులు ఎన్నిదుల సురేష్, దాసరమోని అశోక్, బుట్టి కృష్ణ, కోరె బాబు, తవిటి యాదగిరి, నూకం మల్లేష్, ఆడెపు మధు, సపవత్ గణేష్, ఎండి. అశ్రఫ్, జిలమోని శ్రీనివాస్, రావుల వంశీ, నూకం రాయుడు, పంబాల శివ, అంతటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత బందోబస్తు





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 1 సి కే న్యూస్**

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.

ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో  రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## జనసేన బీ ఫామ్ అందుకున్న వేముల అశోక్




**కొత్తగూడెం సి కే న్యూస్ ఫిబ్రవరి 1:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో జనసేన పార్టీ నుంచి 55వ డివిజన్ కు వేముల అశోక్ నామినేషన్ వేయగా, ఆదివారం జనసేన జిల్లా అధ్యక్షులు వేముల కార్తీక్ చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, పవన్, త్రినాధ్, శ్రీనివాస్ రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ జన సంద్రోహం నడుమ మున్సిపల్ ఎన్నికల సమావేశం





**తల్లాడ ఫిబ్రవరి 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఆదివారం -- సత్తుపల్లి పట్టణం లోని మాధురి ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి మరియు కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది...

సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో " మున్సిపల్ ఎన్నికలు సన్నాహక సమావేశం ఆదివారం సత్తుపల్లిలో నిర్వహించారు.సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం కు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు..

ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మరియు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మరియు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.. ...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

సర్వే ల ప్రకారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించటం జరుగుతుంది అని తెలిపారు .. కాంగ్రెస్ పార్టీ లో టిక్కెట్లు రాని వారు ఎవరు నిరుత్సాహ పడవద్దని, కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని, భవిష్యత్తులో వారికి మంచి గుర్తింపు పదవులు లభిస్తాయని తెలిపారు...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు, అర్హులు గల లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపాలిటీలో ప్రతి గడపగడపకు తీసుకువెళ్లాలని సత్తుపల్లి పట్టణం నుండి నిలబడుతున్న 23 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు కల్లూరు మున్సిపాలిటీ నుండి నిలబడుతున్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయంతో, ప్రజలు ఆశీస్సులతో అందరూ గెలవాలని సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు,సలహాలు,దిశా నిర్దేశం చేశారు...

సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ఎన్నికల తర్వాత మాత్రమే చైర్మన్లను ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో కల్లూరు సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు భారీగా పాల్గొన్నారు

## సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్‌డ 340 మందిపై కేసులు





**శేరిలింగంపల్లి, సి కే న్యూస్** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.

ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.

వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.

గత వారం (26.01.202631.01.2026)లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం.........




గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, సి కే న్యూస్:**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో హుడా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ యూత్, స్కంద ఆసుపత్రి మరియు రెటినోవా ఐ కేర్ ఆసుపత్రి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మరియు మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమాన్ని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల దృష్ట్యా, కార్పొరేట్ వైద్య సంస్థలు సమాజంపై తమ బాధ్యతను గుర్తించి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తరచూ ఇలాంటి ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రత్యేకంగా కంటి ఆరోగ్యం, సాధారణ వ్యాధుల పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ వంటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సేవా కార్యక్రమాల్లో యువత, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అలాగే ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమం గురించి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు యువత జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే ప్రమాదకర అలవాట్లని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా, సామాజికంగా కూడా తీవ్రమైన నష్టాలు వాటిల్లుతాయని హెచ్చరించారు.

ప్రత్యేకంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించగలమని తెలిపారు. డ్రగ్స్‌కు “నో ” చెప్పే ధైర్యం ప్రతి యువకుడికి ఉండాలని, క్రీడలు, విద్య, సాంస్కృతిక కార్యక్రమాల వైపు యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అపార్ట్మెంట్ సభ్యులు, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ను కోరిన అపర్ణ సైబర్ స్కేప్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు

**ఓటర్ ఐడి రిజిస్ట్రేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి**





**శేరిలింగంపల్లి, సి కే న్యూస్:**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల లో గల అపర్ణ సైబర్ స్కేప్ ముందు ప్రధాన రహదారి ముందు స్పీడ్ బ్రేకర్లు వేయాలని కాలని వాసులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నీ

కోరగా స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ రోజు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అతివేగాన్ని తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్స్ వేయాలనీ. అలాగే ఇక్కడ చాలా మందికి ఓటర్ ఐడి కార్డులు లేవని, వెంటనే ఓటర్ రిజిస్ట్రేషన్ కేంద్రం ఏర్పాటు చేయించాలని కలని వాసులు కోరారు.

వాసుల వినతికి సానుకూలంగా స్పందించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ప్రజల భద్రత మరియు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ తన ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు విషయమై వెంటనే సంబంధిత జీహెచ్ఎంసీ మరియు ట్రాఫిక్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అలాగే, ఓటర్ ఐడి రిజిస్ట్రేషన్ క్యాంపు ఏర్పాటు చేయడంపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టడమే తన లక్ష్యమని కార్పొరేటర్ తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి, ప్రజల భద్రతకు, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ స్కేప్ కమ్యూనిటీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు


# బియ్యం కడిగిన నీళ్లు వృథాగా పారబోస్తున్నారా?

అన్నం వండేటప్పుడు చాలా మంది బియ్యం కడిగి.. ఆ నీటిని వృద్ధాగా పారబోస్తుంటారు. కానీ ఈ నీటిలో అనేక పోషకాలు, ఖనిజాలు ఉంటాయట. ఇవి చర్మం నుంచి జుట్టు వరకు అనేక ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. సాధారణంగా అందరి ఇళ్లలో అన్నం వండుతుంటారు. అన్నం వండేటప్పుడు చాలా మంది బియ్యం కడిగి.. ఆ నీటిని వృద్ధాగా పారబోస్తుంటారు. కానీ ఈ నీటిలో అనేక పోషకాలు, ఖనిజాలు ఉంటాయట. ఇవి చర్మం నుంచి జుట్టు వరకు అనేక ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. అయితే చాలా మందికి దీని గురించి సరైన అవగాహనక లేకపోవడం వల్ల బియ్యం కడిగి నీళ్లు పారబోస్తుంటారు. చాలా మంది బియ్యం కడగడానికి ఉపయోగించే నీటిని పారబోస్తారు. బదులుగా మీరు ఈ నీటిని మొక్కలకు వాడవవచ్చు. ఇది మంచి ఎరువుగా పనిచేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు, ఖనిజాలు మొక్కల పెరుగుదలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. బియ్యం నీటిని ఒక సీసాలో వేసి అద్దాలు, గాజు సామాగ్రిని శుభ్రం చేయడానికి వాడవచ్చు. ముందుగా ఈ నీటిని మరకలు ఉన్న ప్రదేశంలో స్ప్రే చేసి, ఆపై మెల్లగా రుద్ది శుభ్రం చేయండి. గాజు సామాగ్రి బాగా మెరుస్తుంది. వంటింటి పాత్రలు శుభ్రం చేసిన తర్వాత కూడా, అల్లం ? వెల్లుల్లి పేస్ట్ వాసన కంటైనర్లలో అలాగే ఉంటుంది. ఈ వాసనను వదిలించుకోవడానికి మీరు బియ్యం నీటిని ఉపయోగించవచ్చు. దీని కోసం వాసన ఉన్న కంటైనర్‌లో బియ్యం నీటిని పోసి కొంత సమయం తర్వాత శుభ్రం చేయాలి. ఇలా చేస్తే వాసన పూర్తిగా



పోతుంది. ఇది కంటైనర్‌ల నుంచ గ్రీజును కూడా తొలగిస్తుంది.బియ్యం నీటిలో సహజ పిండి పదార్థం ఉంటుంది. దీనిని కాటన్ దుస్తులను శుభ్రం చేయడానికి ఉపయోగించవచ్చు. బియ్యం నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ముఖ రంధ్రాలను బిగించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. బియ్యం నీటిని జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు. ఈ నీటితో జుట్టు కడుక్కోవడం వల్ల జుట్టు రాలడం నుంచి ఉపశమనం లభిస్తుంది. చివరలు చిట్లడం తగ్గుతుంది. పొడిబారడం తగ్గుతుంది. అలాగే దీని వాడకం వేగంగా జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

## ఈ తప్పులు చేస్తే తిప్పలు తప్పవు..




స్మార్ట్‌ఫోన్ లేకపోతే ఏం తోచదు.. నిద్ర రాదు.. ఆఖరికి టాయిలెట్‌కు వెళ్లినా ఫోన్ ఉండాల్సిందే.. రీల్స్ చూస్తూనో, చాటింగ్ చేస్తూనో టాయిలెట్ సీటుపై గంటలు గడిపేస్తున్నారా.. అయితే మీరు తెలియకుండానే ఒక భయంకరమైన అనారోగ్య ఉచ్చులో చిక్కుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు మనిషి శరీరంలో ఒక భాగమైపోయింది. తినేటప్పుడు, పడుకునేటప్పుడు.. ఆఖరికి టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు కూడా ఫోన్‌ను వదలడం లేదు. రీల్స్ చూడటం, సోషల్ మీడియాలో చాటింగ్ చేయడం వంటి అలవాట్లతో అవసరమైన దానికంటే ఎక్కువ సమయం టాయిలెట్ సీటుపై గడిపేస్తున్నారు. అయితే ఈ చిన్న సరదా మీ ప్రాణాల మీదకు తెస్తుందని, ముఖ్యంగా పైల్స్ వంటి భయంకరమైన వ్యాధులకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా టాయిలెట్ సీటుపై కూర్చున్నప్పుడు పురీషనాళంపై సహజంగానే ఒత్తిడి ఉంటుంది. ఫోన్ చూస్తూ గంటల తరబడి అక్కడే కూర్చోవడం వల్ల ఈ ఒత్తిడి రెట్టింపు అవుతుంది. దీనివల్ల రక్తనాళాలు ఉబ్బి, తీవ్రమైన మలబద్ధకం, మూలవ్యాధి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని పరిశోధనల్లో తేలింది. శరీరం నుండి వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియలో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. మెదడు సిగ్నల్స్ ఇచ్చినప్పుడు మాత్రమే అవయవాలు స్పందిస్తాయి. కానీ మీరు ఫోన్‌లో నిమగ్నమైనప్పుడు మెదడు డైవర్ట్ అవుతుంది. ఫలితంగా కడుపు పూర్తిగా శుభ్రపడదు. లోపల మిగిలిపోయిన మురికి కాలక్రమేణా విషతుల్యమై ఇతర తీవ్ర అనారోగ్యాలకు కారణమవుతుంది. టాయిలెట్‌లో ఫోన్ చూసేటప్పుడు మనం వంగి కూర్చుంటాం. ఈ భంగిమ మెడ, భుజాలపై భరించలేని ఒత్తిడిని కలిగిస్తుంది. నిరంతరం కిందకు చూస్తూ ఉండటం వల్ల మెడ ఎముకలు అరిగిపోవడం, తీవ్రమైన తలనొప్పి, వెన్నుపాము సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే వెన్నునొప్పి ఉన్నవారు ఈ అలవాటుకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. టాయిలెట్‌లో ఉండే ప్రమాదకరమైన ఈ-కోలి వంటి బ్యాక్టీరియాలు మీ ఫోన్ స్క్రీన్‌పైకి సులభంగా చేరుతాయి. మీరు చేతులు కడుక్కున్నా, ఫోన్ ద్వారా ఆ బ్యాక్టీరియా మళ్లీ మీ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది తీవ్రమైన జీర్ణకోశ వ్యాధులకు, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది.

## చిన్నారుల్లో పళ్లు వస్తున్నాయా?



చిన్నారుల ఎదుగుదలలో పళ్లు రావడం అనేది ఒక ముఖ్యమైన ఘట్టం. సాధారణంగా శిశువులకు 7 నుంచి 9 నెలల వయసు మధ్యలో పాలదంతాలు రావడం మొదలవుతుంది. ఈ సమయంలో పిల్లలు చిగుళ్ల నొప్పితో అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, తల్లిదండ్రులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతో అవసరమని శిశువైద్య నిపుణులు సూచిస్తున్నారు.మొదటి పన్ను కనిపించినప్పటి నుంచే నోటి శుభ్రతను అలవాటు చేయాలి. పళ్లు రావడం ప్రారంభమైన వెంటనే, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మృదువైన బ్రష్‌ను ఉపయోగించి వాటిని సున్నితంగా శుభ్రం చేయాలి. ఇలా చేయడం వల్ల పళ్లపై పాచి పేరుకుపోకుండా ఉంటుంది. చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడటం ద్వారా భవిష్యత్తులో దంత సమస్యలు రాకుండా ముందుగానే అరికట్టవచ్చు. దంతాలు వచ్చే సమయంలో చిగుళ్లలో దురద, నొప్పి కలగడం సహజం. ఈ ఇబ్బంది నుండి ఉపశమనం కలిగించడానికి ఒక శుభ్రమైన కాటన్ వస్త్రాన్ని తీసుకుని, దానిని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి చల్లబరచాలి. ఆ చల్లని క్లాత్‌ను పసిపిల్లలకు ఇస్తే, వారు దానిని నమలడం ద్వారా చిగుళ్ల నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. ఇది వారికి ఎంతో హాయిని ఇస్తుంది మరియు చిరాకును తగ్గిస్తుంది. పళ్లు వచ్చే క్రమంలో కొంతమంది పిల్లల్లో జ్వరం రావడం లేదా విరేచనాలు (మోషన్స్) అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఒకవేళ ఈ లక్షణాలు తీవ్రంగా ఉన్నా లేదా పిల్లాడు బాగా నీరసించిపోయినా అశ్రద్ధ చేయకూడదు. వెంటనే వైద్యులను సంప్రదించి తగిన సలహాలు, మందులు తీసుకోవడం ద్వారా పసిపిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# రాత్రుళ్లు ఏ పక్కకు తిరిగి పడుకుంటే మంచిది..?



**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి సమాజంలో చాలా మందికి నిద్రలేమి సమస్య వేధిస్తోంది. శరీరం, మెదడు విశ్రాంతికి నిద్ర అత్యవసరం. మంచి నిద్ర కోసం సరైన పడుకునే భంగిమను ఎంచుకోవడం కీలకం. సాధారణంగా ఎడమ వైపు తిరిగి పడుకోవడం ప్రశాంతతను, శ్వాస సులభతరాన్ని అందిస్తుంది. అయితే, గుండె రోగులు కుడి వైపు తిరిగి పడుకోవడం వల్ల గుండెపై ఒత్తిడి తగ్గి, గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది. ఆరోగ్యకరమైన నిద్రకు ఈ చిట్కాలు పాటించండి. నిద్ర.. అనేది ఆ సమయంలో మన శరీరాన్ని మరమ్మత్తు చేస్తుంది. దీనివల్ల మెదడుకు విశ్రాంతి లభిస్తుంది. కనీ, ఈ రోజుల్లో చాలా మంది రాత్రి నిద్ర పట్టడం లేదని లేదా తరచుగా నిద్ర చెదిరిపోతుందని ఇబ్బంది పడతారు. కాబట్టి మంచి నిద్ర కోసం నిద్రించే స్థానాన్ని జాగ్రత్తగా ఎంచుకోవడం ముఖ్యం. తద్వారా మీకు మంచి నిద్ర వస్తుంది. నిద్రించడానికి ఒక వైపు తిరిగి పడుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఇది మీ మనస్సును రిలాక్స్ గా ఉంచుతుంది. వైద్యుల ప్రకారం.. మీరు గర్భవతిగా ఉన్నా లేకున్నా.. ఎడమ వైపు తిరిగి పడుకోవడం మంచిదిగా చెప్తారు. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, శ్వాస తీసుకోవడం సులభం అవుతుందని నమ్ముతారు. అయితే గుండె రోగుల విషయానికి వస్తే వారు కుడి వైపు తిరిగి పడుకోవాలి. వారి గుండె మీద తక్కువ ఒత్తిడి ఉంటుంది. ఇది గుండెపోటు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణాశయంలోని యాసిడ్స్ అన్నీ సక్రమంగా పనిచేస్తాయి. తద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అదే కుడివైపు తిరిగి పడుకుంటే, ఈ యాసిడ్స్ అన్నీ పైకి ఎగదన్నుతాయని నిపుణులు చెబుతున్నారు. . అందుకే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ సమస్యలు ఉన్నవాళ్లు ఎడమ వైపు తిరిగి పడుకోవాలని సూచిస్తున్నారు. వెన్నెముక సమస్యలు ఉన్నవారు ఎడమవైపు తిరిగి పడుకుంటే ఉపశమనం కలుగుతుంది.

# ఎర్రగా, ఉబ్బిన కళ్లు? కిడ్నీల నుంచి వచ్చే హెచ్చరిక ఇదే!



మన శరీరం ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు ముందుగానే కొన్ని సంకేతాలను ఇస్తుంది. కానీ, మనం వాటిని తరచుగా నిర్లక్ష్యం చేస్తుంటాం. ముఖ్యంగా ఉదయాన్నే నిద్రలేవగానే కళ్లు ఉబ్బినట్లుగా (ఖబీటటఎ ఇఎవబ) అనిపించడం లేదా కళ్ల చుట్టూ ఎర్రగా మారడాన్ని కేవలం నిద్రలేమి అనుకుంటే పొరపాటే. ఇది మీ కిడ్నీలు పంపిస్తున్న ప్రమాద హెచ్చరిక కావచ్చు, మన శరీరంలో ఫిల్టర్లలా పనిచేసే కిడ్నీల పనితీరులో లోపం తలెత్తినప్పుడు కనిపించే ఈ ముఖ్యమైన మార్పుల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. కిడ్నీ పనితీరుకు, కళ్ల వాపుకు ఉన్న సంబంధం: శరీరంలోని మలినాలను, అదనపు ద్రవాలను బయటకు పంపడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు, అవి రక్తంలోని ప్రోటీన్‌ను (ముఖ్యంగా అల్బుమిన్) వడకట్టలేక మూత్రం ద్వారా బయటకు పంపేస్తాయి. దీనివల్ల శరీరంలో ప్రోటీన్ స్థాయిలు తగ్గి, ద్రవాలు కణజాలాలలో నిలిచిపోతాయి. ఈ ప్రభావం మన ముఖంపై, ముఖ్యంగా కళ్ల చుట్టూ స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే కళ్ల కింద వాపు రావడం అనేది కిడ్నీ వడపోత వ్యవస్థలో ఏదో సమస్య ఉందనడానికి ఒక ప్రాథమిక సూచనగా వైద్యులు పరిగణిస్తారు. ఇతర లక్షణాలు మరియు గుర్తించాల్సిన తీరు: కేవలం కళ్ల వాపు మాత్రమే కాదు, కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు మరికొన్ని లక్షణాలు కూడా తోడవుతాయి. పాదాలు లేదా చీలమండల వద్ద వాపు రావడం, తరచుగా మూత్ర విసర్జన కావడం (ముఖ్యంగా రాత్రి వేళల్లో), మూత్రం రంగు మారడం లేదా నురుగు రావడం వంటివి గమనించాలి. కళ్లు ఎర్రబడటం అనేది రక్తపోటు పెరగడం వల్ల కూడా జరగవచ్చు, ఇది కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఈ లక్షణాలు ఏవైనా ఒకటికంటే ఎక్కువ రోజులు కనిపిస్తే, అది కేవలం అలసట అని సరిపెట్టుకోకుండా శరీర అంతర్గత ఆరోగ్యంపై దృష్టి సారించడం

చాలా ముఖ్యం.కిడ్నీలు మన శరీరానికి నిశ్శబ్ద పోరాట యోధులు. అవి 60-70 శాతం దెబ్బతినే వరకు బయటకు తీవ్రమైన సంకేతాలు ఇవ్వవు. అందుకే కళ్ల వాపు వంటి చిన్న చిన్న మార్పులను గమనించినప్పుడే అప్రమత్తం కావాలి. తగినంత నీరు తాగడం ఉప్పు వాడకాన్ని తగ్గించడం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే మూత్ర మరియు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద ముప్పులను నివారించవచ్చు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నది మరువకండి.

## ఇడ్లీ అతిగా తింటే డేంజరేనట..!

ఇడ్లీ సౌత్ ఇండియాలో ప్రాచుర్యం పొందిన అల్పాహారం. కానీ, వాటిని అతిగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇడ్లీలలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది, ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరం. అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, పులియబెట్టిన పిండి వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా తలెత్తవచ్చు. అందుకే మితంగా తినడం శ్రేయస్కరం. ఇడ్లీ అనేది మనలో చాలా మంది అల్పాహారంగా తినడానికి ఇష్టపడే ఆహారం. ఇది దక్షిణ భారత వంటకం. కానీ, ఇప్పుడు దేశవ్యాప్తంగా చాలా మంది ఎంతో ఇష్టంగా ఇడ్లీలు తింటూ ఉంటారు. ప్రతి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చాలా మంది ఇడ్లీనే తింటారు. కొంతమంది భారతీయులైతే ప్రతి రోజు ఆహారంగా కూడా వీటిని తీసుకుంటారు.. నిజానికి వీటిని అతిగా తినడం మంచిదేనా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు. అతిగా ఇడ్లీలు తినడం వల్ల అనేక రకాల దుష్ప్రభావాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇడ్లీలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అతిగా తినడం మంచిది కాదని అంటున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అతిగా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ ఊహించని స్థాయిలో పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇడ్లీలలో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. కాబట్టి అతిగా తింటే బరువు పెరుగుతారు. ఇడ్లీ పిండిని పులియబెట్టి తయారు చేస్తారు. కాబట్టి ఇలా తయారు చేసిన ఇడ్లీని అతిగా తింటే గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వస్తాయి.

## వీరు జామపండు అస్సలు తినకూడదు..!

జామపండు విటమిన్ సి, ఫైబర్, పొటాషియం కలిగి రోగనిరోధక శక్తిని, జీర్ణశక్తిని పెంచుతుంది. అయితే కడుపు ఉబ్బరం, డయాబెటిస్, మూత్రపిండాల సమస్యలు, దంత సమస్యలు, అలర్జీలు, జలుబు ఉన్నవారు దీనిని తినే విషయంలో జాగ్రత్త వహించాలి లేదా నివారించాలి. అధిక మోతాదులో తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియం తో పాటు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీనివలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. జామపండులో నారింజ పండు కంటే అధికంగా విటమిన్ సి ఉంటుంది. దీనివలన ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది మరియు రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుంది. జామపండులో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. జామపండులో అనేక పోషకాలు ఉన్నప్పటికీ, కొందరు దీనిని తినకపోవడం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. దీనివల్ల వారిలో పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కడుపు ఉబ్బరంతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం శ్రేయస్కరం. ఇందులో ఫ్రక్టోస్, విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం పెరిగే అవకాశం ఉంది. అలాగే, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఎబా) సమస్యతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం మంచిది. గ్లైసెమిక్ ఇండెక్స్ గ్లూకోజ్ స్థాయిలో తక్కువగా ఉండడం వల్ల డయాబెటిస్ రోగులు జామపండును తినవచ్చని చెబుతుంటారు. అయితే, డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ మోతాదులో జామకాయలు తినకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా తీసుకోవడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. జామ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరం నుండి అదనపు పొటాషియంను సులభంగా తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారికి లేదా మూత్రపిండాల డయాలసిస్ లో ఉన్నవారికి అదనపు పొటాషియం హానికరం కావచ్చు. అలాంటి సందర్భాల్లో జామ పండ్లను పరిమిత పరిమాణంలో తినడం లేదా వాటిని పూర్తిగా నివారించడం మంచిది. అలాగే, జామకాయ గట్టిగా ఉంటుంది కాబట్టి పచ్చి జామకాయను నమలడం వల్ల దంతాలపై ఒత్తిడి పెరుగుతుంది. బలహీనమైన దంతాలు, దంత సమస్యలు లేదా చిగుళ్ళ సమస్యలు ఉన్నవారు జామకాయను నమిలేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. జామకాయ గింజలు దంతాల్లో కూడా పేరుకుపోయి అసౌకర్యాన్ని కలిగిస్తాయి.

## కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ రేసులో బాణోత్ క్రిష్ణ

ప్రాచారంలో అడుగడుగునా నీరాజనాలు

గెలుపు పై ధీమా వ్యక్తం చేసిన బాణోత్ క్రిష్ణ





**సి కె న్యూస్ ప్రతినిధి** కల్లూరు: మున్సిపాలిటీ పరిధిలో 7వవార్డు అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో నిలిచారు.గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 2014 లో జెడ్పీటీసీ బరిలో నిలిచి స్వల్ప తేడాతో ఓడిపోయారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా పేరు పొందాడు.ఈసారి ఎలాగైనా క్రిష్ణ ని గెలిపించుకుంటామని ప్రజలు హారతులిచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు.ఈ సారి కౌన్సిలర్ గా గెలిస్తే ఛైర్మన్ పదవి బాణోత్ క్రిష్ణ కి దక్కే అవకాశం ఉంది.ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సారథ్యంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# #బార్డర్ 2.. 'దురంధర్'ని టచ్ చేయడం అసాధ్యం



బాలీవుడ్ మీడియా ఒక్కోసారి ఊదరగొట్టేస్తుంటుంది. ముఖ్యంగా ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద సౌత్ సినిమా డామినేషన్ ని హిందీ మీడియా తట్టుకోలేకపోతోంది. పర్యవసానంగా బాలీవుడ్ రైజింగ్ ని చూడాలని కసిగా వేచి చూస్తోంది. కరోనా క్రైసిస్ తర్వాత ఉత్తరాదిన దక్షిణాది సినిమా హవా కొనసాగడం... హిందీ పరిశ్రమ డిజాస్టర్లతో నీరసపడిపోవడంతో ఇంతకాలం వేచి చూసింది. షారూఖ్ పఠాన్- జవాన్ కొంతవరకూ ఊరట. స్త్రీ 2, చావా లాంటి సినిమాలు ఆదుకున్నాయి. ఇప్పుడు రణ్ వీర్ సింగ్ -దురంధర్- హిందీ పరిశ్రమ గౌరవాన్ని కాపాడింది. -దురంధర్- చిత్రం 50రోజుల్లో 800కోట్ల నెట్... వసూళ్లను సాధించడం నిజంగా ఒక రికార్డ్. అయితే దురంధర్ వసూళ్ల విషయంలో కొన్ని హిందీ మీడియాలు చాలా హైప్ క్రేయేట్ చేయడానికి ప్రయత్నించాయన్నది వాస్తవం. ఒరిజినల్ లెక్కలకు మీడియా చూపించిన లెక్కలకు కచ్చితంగా తేడా ఉంది. అయినా దురంధర్ క్లీన్ బ్లాక్ బస్టర్ గా రికార్డులకెక్కిందనడంలో సందేహం లేదు.అయితే ఇప్పుడు సన్నీడియోల్ లాంటి సీనియర్ హీరో నటించిన బార్డర్ 2 చిత్రం విషయంలోను బాలీవుడ్ మీడియా అత్యుత్సాహం చూస్తుంటే ఇది చాలా కామెడీగా అనిపిస్తోంది. బార్డర్ 2 చిత్రం 6 రోజుల్లో 213 కోట్ల నెట్ వసూలు చేసింది. అయితే బార్డర్ 2 దురంధర్ రికార్డులను కొట్టేస్తుంది! అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది. నిజానికి బార్డర్ 2 కి అంత సీన్ లేదని కొందరు క్రిటిక్స్ విశ్లేషించారు.బార్డర్ 2 చిత్రం 50 రోజులు ఆడినా 800కోట్లు తేవడం కష్టం.. ఇప్పటికి బాగా ఆడుతున్నా కానీ, దురంధర్ రన్ వేరే.. దురంధర్ చిత్రానికి సంక్రాంతి సెలవులు బాగా కలిసొచ్చాయి... సౌత్ లో కూడా బాగా ఆడింది.. ఆ పరిస్థితి సన్నీడియోల్ బార్డర్2 చిత్రానికి లేదు. దురంధర్ ఒరిజినల్ కథతో.. బయోపిక్ కేటగిరీలో వచ్చిన సినిమా కాబట్టి అన్ స్టాపబుల్ గా దూసుకెళ్లింది.. కానీ బార్డర్ 2 సీక్వెల్ సినిమా... ఇప్పటికే చూసేసిన ఎమోషన్స్ రొటీన్ వార్ డ్రామా కాబట్టి దీనికి అంత సీన్ లేదని విశ్లేషిస్తున్నారు.నిజానికి బార్డర్ 2 చిత్రానికి పండగ సెలవులు ఏవీ కలిసి రాలేదు. కేవలం వీకెండ్స్ పై మాత్రమే ఆధారపడి ఫుల్ రన్ ని సాగించాల్సి ఉంటుంది. అందువల్ల దురంధర్ రేంజులో వసూలు చేయడం సాధ్యపడదు. అలాగే బార్డర్ 2 కి రెండో వారంలో అసలైన టెస్ట్ మొదలవుతుంది. ఇంకా నాలుగైదు వారాలు భారీగా వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ దేశభక్తి సినిమా దురంధర్ స్థాయికి వెళుతుందని ట్రేడ్ భావించడం లేదు. అయితే బార్డర్ 2 సన్నీడియోల్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రంలో నటించిన వరుణ్ ధావన్, అహాన్ శెట్టి లాంటి యువహీ రోలకు ఒక మంచి హిట్టు దక్కినట్టయిం ది. ఇకపై యంగ్ హీరో లు సోలో హిట్లతో నిరూపించాల్సి ఉంటుంది.



షామా సికిందర్ అద్భుతంగా కనిపిస్తున్నాడు!



నైరా బెనర్జీ యొక్క అద్భుతమైన రెడ్ చీర త్రోబ్యాక్



# చరణ్ నుంచి మరో మాస్ ట్రీట్!

ఆర్ఆర్ఆర్ తో గ్లోబల్ లెవెల్ లో గుర్తింపు తెచ్చుకున్నారు రామ్ చరణ్. ఆర్ఆర్ఆర్ తర్వాత భారీ అంచనాలతో వచ్చిన గేమ్ ఛేంజర్ డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్ తర్వాత చరణ్ ప్రస్తుతం పెద్ది అనే సినిమా చేస్తున్నారు. ఉప్పెన మూవీతో మొదటి అవకాశంతోనే డైరెక్టర్ గా బ్లాక్ బస్టర్ అందుకున్న బుచ్చిబాబు సాన ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

**షూటింగ్ దశలో పెద్ది**

విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ సినిమాలో చరణ్ ఆట కూలీగా కనిపించనున్నారు. ప్రస్తుతం పెద్ది షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఆల్రెడీ పెద్ది నుంచి రిలీజైన ఫస్ట్ గ్లింప్స్ తో పాటూ, చికిరి సాంగ్ కు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ రావడంతో మూవీపై అందరికీ మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

**పెద్ది తర్వాత సుకుమార్ తో చరణ్ సినిమా**

ఓ వైపు పెద్ది సినిమా షూటింగులో బిజీగా ఉంటూనే చరణ్ మరోవైపు తన తర్వాతి సినిమాపై ఫోకస్ చేశారు. పెద్ది తర్వాత చరణ్, సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. చరణ్ కెరీర్లో 17వ సినిమాగా రాబోతున్న ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. దానికి కారణం గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన రంగస్థలం ఇండస్ట్రీ హిట్ గా నిలవడమే.

**చరణ్ కోసం రెండు కథలు సిద్ధం**

రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రాబోతున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై మంచి బజ్ ఉంది. ఇదిలా ఉంటే పుష్ప2 తర్వాత నుంచి చరణ్ సినిమాపైనే కసరత్తులు చేస్తున్న సుకుమార్ మెగా పవర్ స్టార్ కోసం రెండు కథల్ని రెడీ చేశారని తెలుస్తోంది. తన రెగ్యులర్ స్టైల్ కు తగ్గట్టు ఓ క్లాస్ కథతో పాటూ, రంగస్థలం లాంటి ఓ మాస్ కథను కూడా రెడీ చేశారని టాక్ వినిపిస్తోంది.

**మాస్ కే ఓటేసిన చరణ్**

ఈ రెండింటిలో రామ్ చరణ్ మాస్ సినిమాకు ఓటు వేశాడని అంటున్నారు. అదే నిజమైతే రామ్ చరణ్ నుంచి మరో మాస్ ట్రీట్ రావడం ఖాయం. పుష్ప2 తర్వాత సుకుమార్ నుంచి వస్తున్న సినిమా కావడంతో

ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉంటాయి. కాబట్టి ఈ విషయాన్ని అతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే సుకుమార్ కథతో పాటూ చరణ్ లుక్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఈ ఇయర్ సమ్మర్ నుంచి సినిమాను మొదలుపెట్టి, వచ్చే ఏడాది రిలీజ్ చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది.